క్లుప్తంగా

రుణమాఫీ వడ్డీలకే సరిపోతుంది..

కొణిజర్ల: రైతు రుణమాఫీతో రైతులు తీసుకున్న వడ్డీలకే సరిపోతుందని అసలు అలాగే ఉంటుందని కాంగ్రెస్ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్ ఖమ్మం పార్లమెంట్ ఇన్‌చార్జ్ సూరంపల్లి రామారావు అన్నారు. గురువారం కొణిజర్లలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత నాలుగేళ్లుగా రైతులు బ్యాంక్ అధికారులకు వడ్డీలు కట్టారని.. ఇప్పుడు ప్రభుత్వం మాఫీ చేసే రూ.లక్ష వడ్డీలకే సరిపోయి అసలు అలానే ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఒకేసారి రూ.2 లక్షలు మాఫీ చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నాగేశ్వరరావు, బసవయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

ఏన్కూరు: రైతు జీవిత బీమా కొరకు మండలంలోని రైతులందరు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి నర్సింహారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి 14-08-1964 నుంచి 14-08-2015 వరకు పుట్టిన రైతులు అర్హులని తెలిపారు. రైతుబీమా చేసుకున్న వారి నామిని వివరాలు మార్చుకోవాలన్నా సమయం తక్కువగా ఉందని ఏఈఓలను సంప్రదించవలసిందిగా కోరారు.

నూతన చర్చి ప్రారంభం

తల్లాడ: మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చిని గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చర్చికి అందించిన రూ.25,000 నగదును సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరి సుధాకర్, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబులు అందించారు. కార్యక్రమంలో నాయకులు రవి, వెంకటేశ్వర్లు, నరసింహారావు, శ్రీనివాసరావు, శ్రీను పాల్గొన్నారు.

లూర్ధుమాతా స్వరూపాల ఆవిష్కరణ

తల్లాడ: తల్లాడ లూర్ధుమాతా చర్చిలో నూతనంగా ఏర్పాటు చేసిన 20 లూర్ధుమాతా స్వరూపాలను గురువారం ఖమ్మం బిషప్ ఉడుముల బాల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సురేష్, అమృతరాజు, ఉపదేశికులు, సంఘస్తులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తల్లాడ: విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు అన్నారు. గురువారం తల్లాడలో పెన్షనర్ల భవనంలో బాజోజు శేషభూషణం అధ్యక్షతన మండలశాఖ సమావేశం జరిగింది. ఆగస్టు 15లోగా సమస్యలు పరిష్కరించకపోతే చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మయ్య, కోశాధికారి బీరెడ్డి తిరుపతిరెడ్డి, రఘుపతిరెడ్డి, కోటేశ్వరరావు, అనుసూయ, మదార్‌ఖాన్, వెంకటేశ్వర్లు, మున్ని పాల్గొన్నారు.

అంబేడ్కర్‌నగర్‌లో ఉచిత వైద్యశిబిరం

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టారం ఓసీ ప్రభావిత, పరిసర గ్రామాల్లో మౌళిక సౌకర్యాల కల్పనలో భాగంగా ఏరియా జీఎం ఎం.షాలేంరాజు ఆదేశాల మేరకు గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని కిష్టారం అంబేడ్కర్‌నగర్‌లోని ప్రైమరీ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిష్టారం పీఓ వి.నర్సింహారావు హాజరయ్యారు. కిష్టారం సర్పంచ్ రేణుకా ఈశ్వర్, ఎంపీటీసీ సునీతరాజు, డాక్టర్ అనుదీప్, వైద్యబృందం, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ మురళీ, సంక్షేమాధికారి విజయ్ సందీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూమిపూజ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట 3వ వార్డులో సీసీడ్రెయిన్ పనులకు కౌన్సిలర్ భవాని గురువారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, ఏసీ సురేష్, మేకల నర్సింహారావు, వర్క్‌ఇన్స్‌పెక్టర్ చిన్నపుల్లయ్య పాల్గొన్నారు.

సాయినాథుడికి ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం, తక్కెళ్లపాడు, ఎర్రుపాలెం గ్రామాల్లో సాయిబాబా ఆలయాల్లో గురువారం బాబాకి శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. బాబాకి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు సాయినాథుడిని దర్శించుకుని పూజలు జరుపుకున్నారు. మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు కంచర్ల వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

30 మందికి గొర్రెల పంపిణీ

కల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా 30 మందికి 600 గొర్రెలు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ బి.రవికుమార్ తెలిపారు. రెండో విడత మొదటి సారిగా నారాయణపురంలో 8 మందికి, ముచ్చవరం గ్రామంలో 22 మందికి ఒక్కొక్కరికి 20 గొర్రెలు చొప్పున పంపిణీ చేసినట్లు గురువారం పేర్కొన్నారు. ఏపీలోని తుని వద్ద తాను, పశు సంవర్ధకశాఖ అధికారులతో కలిసి కొనుగోలు చేసి అక్కడే లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

రుణమాఫీతో రైతుల కష్టాలు దూరం



మధిర: కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్, బీఆర్ఎస్ నాయకులు



వైరా: కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, తదితరులు



సత్తుపల్లిరూరల్: గంగారంలో..



బోనకల్: ముష్టికుంట్ల సహకారసంఘం కార్యాలయం ఎదుట..

మధిర/ముదిగొండ/బోనకల్/ఎర్రుపాలెం/చింతకాని: రూ.లక్ష రుణమాఫీతో రైతుల కష్టాలు దూరం అవుతాయని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం మధిరలో, ముదిగొండలోని వెంకటాపురం గ్రామంలో, బోనకల్‌లో, ఎర్రుపాలెంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, చింతకానిలో రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదే విధంగా బోనకల్ మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద పాలాబిసేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రైతు బీమా, రైతు రుణమాఫీలతో రైతులకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమాలల్లో బీఆర్ఎస్ మండల కార్యదర్శి గద్దం వెంకట్‌గౌడ్, రైతుబంధు మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు ఎర్ర వెంకన్న, శ్రీను, నాగేశ్వరరావు, నీరజ, స్వాతి, ధర్మ, మల్లయ్య, సొసైటీ అధ్యక్షుడు నాగేశ్వరావు, కృష్ణ, నాగేశ్వరరావు, వెంకటేశ్వరావు, ప్రసాదు, మధిర ఎఎంసీ మాజీ చైర్మన్ రామకృష్ణ, పార్టీ మండలాధ్యక్షుడు సాంబశివరావు, ఎంపీపీ శిరీష, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, అప్పారావు, రాజు, విజయభాస్కర్ రెడ్డి, నాగమణి, రాము, సాంబశివరావు, రవి, రామకోటేశ్వరరావు, మస్తాన్‌వలీ, కృష్ణారావు, కిషోర్ బాబు, మదన్‌మోహన్ రెడ్డి, బాలరాఘవరెడ్డి, పుల్లారెడ్డి, చిరంజీవి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రమేష్, చింతకాని సొసైటీ డైరెక్టర్ కోటయ్య పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్/సత్తుపల్లిరూరల్/కల్లూరు/తల్లాడ/పెనుబల్లి: సీఎం కేసీఆర్ చిత్రపటానికి అన్ని మండలాల్లోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం పాలాభిషేకం చేశారు. గ్రామ గ్రామాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు పాలాభిషేకం, పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. రైతు బాంధవుడు కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమాలల్లో రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ రఘు, సొసైటీ చైర్మన్ లక్ష్మణరావు, ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్, కమ్లి, కృష్ణ, ప్రసాద్, రామకృష్ణ, అంజి, కాంతారావు, జమలయ్య, ఎంపీపీ శ్రీనివాసరావు, ఎఎంసీ వైస్ చైర్మన్ భద్రరాజు, తల్లాడ సొసైటీ అధ్యక్షుడు వీరమోహన్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడే డి.వెంకట్‌లాల్, కోటారెడ్డి, మురళి, చలపతిరావు, ఎంపీటీసీ వెంకటరామారావు, సర్పంచ్ వెంకటేశ్వరరావు, పురుషోత్తం, జనార్ధన్, స్వామి రవి తదితరులు పాల్గొన్నారు.

వైరా/వైరారూరల్/ఏన్కూరు: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వైరాలో, ఏన్కూరులోని రైతువేదికలో కేసీఆర్ చిత్రపటాలకు బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం, పుష్పాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాలల్లో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వరరావు, లాలు, సురేష్, ధర్మారావు, చందులాల్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నుంచి రక్షణ పొందాలి



మధిర: విద్యార్థినికి నులి పురుగుమందు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లత



బోనకల్: విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న డీఆర్‌డీఓ విద్యాచందన



తల్లాడ: మాత్రలు వేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

మధిర/ముదిగొండ/ఎర్రుపాలెం/బోనకల్: ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులిపురుగుల నుంచి రక్షణ పొందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, డీఆర్‌డీఓ పీడీ విద్యాచందన, ఎంపీపీ శిరీష, అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని టీవీఎం స్కూల్‌లో విద్యార్థులకు, ముదిగొండ, ఎర్రుపలెం, బోనకల్ మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, పీహెచ్‌సీలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు నులిపురుగుల మందులు వేశారు. ఈ మాత్రలను ఈనెల 10 వరకు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డాక్టర్ పృథ్వీ, డాక్టర్ ప్రదీప్, ముదిగొండ, ఎర్రుపాలెం పీహెచ్‌సీల వైద్యాధికారులు అరుణాదేవి, వీరబాబు, వైద్యులు పుష్పలత, శశి పూర్ణ, వెంకట్‌లాల్, సీహెచ్‌ఓ దుర్గామల్లేశ్వరీ, హెచ్‌వీ సరోజిని, పీహెచ్‌ఎన్ నాగమణి, వైద్యాధికారి స్రవంతి, ఎంపీడీఓ వేణుమాదవ్, తహసీల్దార్ చందర్, ఏపీఎం పద్మలత, సీహెచ్‌ఓ శ్రీనివాసరావు, ఏపీఓ కృష్ణకుమారి, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి/తల్లాడ/కల్లూరు/సత్తుపల్లిటౌన్: పెనుబల్లి మండలంలోని వీయంబర్‌లో జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఎంపీపీ అక్కినేని అలేఖ్య ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. అదే విధంగా తల్లాడ మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉన్న 8010 మంది విద్యార్థులకు మండల వైద్యాధికారి రత్నమనోహర్ మాత్రలు వేశారు. కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, సత్తుపల్లిలోని గంగారం పీహెచ్‌సీ వైద్యుడు అవినాష్ పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమాలల్లో లంకాసాగర్ పీహెచ్‌సీ వైద్యుడు కిరణ్‌కుమార్, ఎంఈఓ వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం నరసింహారావు, ఉపాధ్యాయులు రాజు, హెల్త్ సూపర్‌వైజర్ ప్రకాష్‌రావు, యూడీసీ కృష్ణ, వాసు, ఏఎన్‌ఎం వరలక్ష్మి, మంగతాయమ్మ, రాణి, కృష్ణకుమారి, ఆశా కార్యకర్తలు నాగమణి, మరియమ్మ, రాణి, తిరుపతమ్మ, ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, సర్పంచ్ సంధ్యారాణి, ఎంఈఓ దామోదరప్రసాద్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, హెచ్‌ఎం రమేష్, ఏపీఎం వెంకటరామారావు, సీహెచ్‌ఓ రేవతి, హెల్త్ సూపర్‌వైజర్ రామారావు, చార్లెస్, పీఈటీలు లక్ష్మీనరసయ్య, వీరరాఘవయ్య, హెచ్‌ఎంలు యాకోబు, నాగమణి, హెచ్‌ఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల/వైరారూరల్: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కొణిజర్ల మండలంలోని, వైరా మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మాత్రలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కేంద్ర బృందం సందర్శన

ముదిగొండ: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలపరిధిలోని మల్లన్నపాలెంను కేంద్ర బృందం సందర్శించింది. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల, కమ్యూనిటీ ఇంకుడు గుంతలను, మరుగుదొడ్లు, కంపోస్టు షెడ్, పారిశుద్ధ్య రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ సూర్యనారాయణ, సర్పంచ్ చిలకల విజేత, ఈసీ విజయ్, పంచాయతీ కార్యదర్శి వీరభద్రం, టెక్నికల్ అసిస్టెంట్ చారీ పాల్గొన్నారు.

ఫిర్యాదులపై విచారణ

ముదిగొండ: మండలపరిధిలోని అయ్యగారిపల్లి కరుణామయుడు వీఓలో పనిచేస్తున్న గ్రామదీపికలపై ఓబీ సభ్యులు, గ్రూపు సభ్యులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే గ్రామదీపిక వీఓ, ఓబీ సభ్యులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసింది. ఇరువురు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో ముదిగొండ స్త్రీశక్తి భవనంలో గురువారం విచారణ అధికారి, డీపీఎం శ్రీనివాసరెడ్డి, దర్గయ్యలు విచారణ చేపట్టి ఫిర్యాదుదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎంజీలు ప్రశాంతిరెడ్డి, సీతారాములు, అజయ్‌బాబు, ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు, సీసీలు రామారావు, నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

యూత్ జోడో..బూత్ జోడో

తల్లాడ: మండలంలోని మంగాపురంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యాన గురువారం యూత్ జోడో.. బూత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను గడపగడపకు తీసుకెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తాళ్ల వెంకటేశ్వర్లు, అమర్లపుడి నవీన్, షేక్ జమాల్ పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

కొణిజర్ల: అసంఘటిత కార్మికుల సంక్షేమ హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బాబులు తెలిపారు. గురువారం తెలంగాణ ట్రాక్టర్ డ్రైవర్స్, వర్కర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం మండలంలోని పెద్దగోపతిలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తక్షణమే అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగభూషణం, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఇస్మాయిల్, సురేష్, గోవిందు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ ప్రదర్శన

పెనుబల్లి : ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ వీయంబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి వై. శ్రీనివాస్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న లోన్లు, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్స్, మరణించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు బూస్టర్ స్కీమ్ నిధులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి డి.శ్రీని, కె.సురేష్, రాము, ఎం.నాగేశ్వరరావు, వీరభద్రం పాల్గొన్నారు.

కల్లూరు ఆర్డీఓగా అశోక్ చక్రవర్తి

కల్లూరు: కల్లూరు ఆర్డీఓగా ఎస్.అశోక్ చక్రవర్తి గురువారం బాధ్యతలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్న అశోకచక్రవర్తి పదోన్నతిపై కల్లూరు ఆర్డీఓగా వచ్చారు. ఇక్కడ ఆర్డీఓగా విధులు నిర్వహించిన సూర్యనారాయణ కోదాడకు బదిలీపై వెళ్లారు.

బాధ్యతల స్వీకరణ

వైరా తహసీల్దార్‌గా శ్రీనివాసరావు..

వైరా: వైరా తహసీల్దార్‌గా కేవీ శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్ రెండు రోజుల క్రితం భద్రాద్రికొత్తగూడెం జిల్లా చంద్రుగొండకు బదిలీ అయ్యారు.

ఏన్కూరు తహసీల్దార్‌గా శేషగిరిరావు..

ఏన్కూరు: మండల తహసీల్దార్‌గా సీహెచ్ శేషగిరిరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ములకలపల్లిలో తహసీల్దార్‌గా పనిచేస్తూ ఎన్నికల బదిలీలలో భాగంగా ఏన్కూరు మండల తహసీల్దార్‌గా నియమితులయ్యారు.

ఎర్రుపాలెం తహసీల్దార్‌గా ఉషా శారద..

ఎర్రుపాలెం: ఎర్రుపాలెం మండల తహసీల్దార్‌గా ఉషా శారద గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ తిరుమలాచారి బదిలీలో భాగంగా కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలానికి బదిలీ కాగా అక్కడ విధులు నిర్వర్తించే ఉషా శారదను ఇక్కడకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా డీటీ కరుణాకర్‌రెడ్డి, ఆర్ఐ అశోక్, సర్వేయర్ అశోక్, తదితరులు ఆమెను అభినందించారు.

సింగరేణి తహసీల్దార్‌గా సురేష్‌కుమార్..

కారేపల్లి: సింగరేణి తహసీల్దార్‌గా వంకాయల సురేష్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సురేష్ కుమార్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. కాగా.. ఇక్కడ పనిచేస్తున్న తుమాటి శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీపై వెళ్లారు.

వేంసూరు తహసీల్దార్‌గా రాజు..

వేంసూరు: వేంసూరు మండల తసీల్దార్‌గా ఎమ్ ఏ రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు.

చింతకాని తహసీల్దార్‌గా రమేష్..

చింతకాని: చింతకాని తహసీల్దార్‌గా ఎ.రమేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది, తదితర నాయకులు అభినందనలు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనిధి కళాశాలలో గురువారం సైబర్ నేరాలపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సెల్‌ఫోన్ దొంగతనాలు, వ్యక్తిగత అకౌంట్ నుంచి డబ్బులు విత్ డ్రా తదితర వాటిపై పూర్తి సమాచారం తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంప్రసాద్, శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ అనీల్ కుమార్ నెహ్రూ, పోలీస్ శాఖ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా పల్లె దవాఖానా

చింతకాని: మండల పరిధిలోని నేరడ గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానా భవనాన్ని ఎంపీఓ మల్లెల రవీంద్రప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దవాఖానా పనులను పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ గోపాలరావు, ఎంపీటీసీ యామిని, వైద్యులు పఠాన్ సోయల్‌తో పాటు వేణుగోపాలరావు, సీత, పద్మ, సరోజిని, వెంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు



వైరా: ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ ఉద్యోగులు



బోనకల్: గోవిందాపురంలో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ రమాదేవి

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని వైరా-2 అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. తల్లిపాల విశిష్టతపై ర్యాలీ నిర్వహించి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాలతి, అంగన్వాడీ టీచర్ పద్మావతి, ఆయా పార్వతి తదితరులు పాల్గొన్నారు

బోనకల్: మండలంలోని గోవిందాపురం, బోనకల్, రావినూతల, ముష్టికుంట్ల గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ రమాదేవి మాట్లాడుతూ.. తల్లిపాల అమృతం వంటివన్నారు. ఈ కార్యకమంలో భాగంగా పిల్లకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.

తల్లాడ: తల్లిపాలే బిడ్డకు అమృతం అని ఎంపీపీ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కుర్నవల్లి రైతు వేదికలో గురువారం సర్పంచ్ లక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. కార్యక్రమలో సీడీపీఓ కృష్ణకుమారి, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, ముద్దునూరు సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.సత్యావతి పాల్గొన్నారు.

కల్లూరురూరల్: కల్లూరు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు గురువారం సీడీపీఓ కృష్ణకుమారి ప్రారంభించారు. మండలంలోని ముచ్చవరం, విశ్వనాధపురం అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులు, తల్లులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ అశోక్ చక్రవర్తి

సత్తుపల్లిరూరల్: మరో నాలుగు నెలల్లో జరగనున్న సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కల్లూరు ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, ఈవీఎంలపై అవగాహన, కొత్త ఓటర్ల నమోదు, పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలు, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు తదితర అంశాలను వివరించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ యోగేశ్వరరావు, రాజకీయ పార్టీల నాయకులు రామలింగేశ్వరరావు, సాల్మన్‌రాజు, శ్యామ్ సుధాకర్, ఆదినారాయణ పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన..

వైరా: ఎన్నికల ప్రక్రియ మొదలైన నేపథ్యంలో అధికారులు ఎన్నికల నిర్వాహణ పనులను మొదలుపెట్టారు. ఇందులో భాగంగా గురువారం ప్రత్యేకాధికారి ఏడీఏ బాబురావు వైరా మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులను పరిశీలించి పలు వివరాలను నమోదు చేసుకున్నారు. అదే విధంగా ఎన్నికలు సమీపిస్తున్నందున 18 సంవత్సరాలు నిండిన యవతి, యవకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయశాఖ అధికారి ఎస్. పవన్‌కుమార్ పాల్గొన్నారు.

మాతృభాష అమృతం.. ఆంగ్లభాష అవసరం



వైరా: మాట్లాడుతున్న రవికుమార్

వైరా/ఏన్కూరు: ప్రతి విద్యార్థికి మాతృభాష అమృతమని, ఆంగ్లభాష అవసరమని ఎఎంఓ రవికుమార్ పేర్కొన్నారు. గురువారం వైరాలోని ఉన్నత పాఠశాలలో, ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు సబ్జెక్టులపై ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు తొలి దశ నుంచే తెలుగులో స్పష్టంగా మాట్లాడడం, చదవడం, రాయడం వంటి వాటిపై ఉపాధ్యాయులు బోధించాలన్నారు. విద్యార్థులకు ఆరు రోజులపాటు ఆంగ్లం, గణితం తదితర సబ్జెక్టులలో రాణించేందుకు ప్రత్యేక బోధన తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎఫ్ఎల్ఎన్ మండల అధికారి వీరభద్రం, హెచ్‌ఎంలు, చావా శ్రీనివాసరావు, సీహెచ్ రంగారెడ్డి, ఎంఈఓ జయరాజు, మానిటరింగ్ అధికారి శర్మ, ప్రధానోపాధ్యాయురాలు శైల తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలి

వేంసూరు/ఎర్రుపాలెం: అర్హులైన ప్రతీ దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడు ముక్కపాటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వేంసూరు ఎంపీడీఓ కార్యలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించారు. అలాగే ఎర్రుపాలెం ఎంపీడీఓకు స్థానిక నాయకులతో కలిసి శ్రీనివాసరావు వినతి పత్రం అందించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకే దళిత బంధు కేటాయించి దళితులలో ఓటు బ్యాంకు రాయకీయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇచ్చే వరకూ బీజేపీ పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వేంసూరు మండల ఇన్‌చార్జ్ సుదర్శన్ మిత్ర, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ప్రసాద్, నరేష్, వీరభద్రం, నాయకులు కోటేశ్వరరావు, మోహన్‌రావు,మిర్యాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు చుక్కల మందు పంపిణీ

వైరా: వైరాలోని ప్రభుత్వ, సాంఘిక సంక్షేమ, ప్రైవేట్ పాఠశాలలకు వైరా గ్రేట్ విజన్‌క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రూ వరలక్ష్మి ఆధ్వర్యాన గురువారం విషజ్వరాలు, కళ్లకలక నివారణకు రూ.15 వేలు విలువ చేసే చుక్కల మందులను పంపిణీ చేశారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ, శ్యాంబాబు, ప్రభాకర్‌రావు, శ్రీకాంత్, కిషన్, శ్రీను, రామకృష్ణ, శివ పాల్గొన్నారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ

ఎర్రుపాలెం: మణిపూర్ ఘటనను నిరసిస్తూ గురువారం మండలకేంద్రంలో క్రైస్తవులు, చర్చి ఫాదర్లు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు క్రైస్తవులు, చర్చిలపై దాడులు అమానుషమని నినాదాలు చేస్తూ ప్రదర్శన చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్లు ఆదాం ఎలీషా, ప్రభుదాస్, సైమన్ పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సంక్షేమమే ధ్యేయం

కొణిజర్ల: గ్రామీణ వైద్యుల సంక్షేమమే ధ్యేయంగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పని చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతారావు వెంకటాచారి అన్నారు. గురువారం కొణిజర్లలోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడారు. కాగా గతంలో ఇతర సంఘంలోకి వెళ్లిన దాసరి శ్రీనివాసరావు తిరిగి సంఘంలో చేరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మణికుమార్, వెంకటరామయ్య, మండల అధ్యక్షుడు రామారావు, బ్రహ్మం, సురేష్, దేవరాజు పాల్గొన్నారు.

వెంకటాపురంలో 'గ్రామపటం'

ముదిగొండ: మండలపరిధిలోని వెంకటాపురంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు పీఆర్ఏ కార్యక్రమంలో భాగంగా భాగస్వామ్య గ్రామీణ అంచనా కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ పటంను గీసి గ్రామంలో కమ్యూనిటీ అవసరాలను విద్యార్థులు గుర్తించారు. వైరా కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ జెస్సీ సునీత, అశ్వారావుపేట కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, రైతులు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

సత్తుపల్లిరూరల్: తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని, లేకపోతే అధికార పార్టీ పీఠాలు కూలుతాయని.. టీపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ అన్నారు. గురువారం సత్తుపల్లిలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్రకమిటీ అధ్యక్షుడు డాక్టర్ చీమల శ్రీనివాసరావు నేతృత్వంలో ఈ నెల 20న నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సుకు సంబంధించిన చలో ఇందిరాపార్కు సభ పోస్టర్లను ఆవిష్కరించాక మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, మిరియాల రవికుమార్, ఐ.కృష్ణ, కంభంపాడు కాంతారావు, మోరబోయిన ప్రసాద్‌యాదవ్, వెల్లంపల్లి ఏడుకొండలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పోరాట ఫలితమే రుణమాఫీ



వేంసూరు: ప్రచారం చేస్తున్న కోటూరి మానవతారాయ్

వేంసూరు/కల్లూరురూరల్: కాంగ్రెస్ పోరాట ఫలితంగానే ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ ప్రకటించిందని టీపీసీసీ కోటూరి మానవతారాయ్, కొండూరి సుధాకర్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు అన్నారు. గురువారం వేంసూరులోని రాయుడుపాలెంలో, కల్లూరులోని వెన్నవల్లిలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. అంతే కాకుండా పెద్దకోరుకొండిలో సీనియర్ నాయకులు అన్నంరాజు, చెన్నూరులో మండవ శ్రీనివాసరావులను కలుసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులందరికీ ఒకే విడతలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండలపు శ్రీనివాసరెడ్డి, మేడా విజయ్‌బాబు, గద్దల కిరణ్, తడికమళ్ళ వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ శ్రీమన్నారాయణ, కిరణ్, మోహన్‌రెడ్డి, నరేంద్ర,అభిలాష్, చంటి తదితరులు పాల్గొన్నారు.